విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల, ఫిబ్రవరి 25: జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 33/11 కేవీ జగిత్యాల టౌన్-1 విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఏఈ అశోక్ రెడ్డి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల దృష్ట్యా జగిత్యాల టౌన్-1 సెక్షన్ పరధిలోని రాంబజార్, పురాణిపేట, కరీంనగర్ రోడ్డు, గణేశ్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్‌సైడ్, కృష్ణానగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, ఠాకా సంధి, సాయిరాంనగర్, గోవిందపల్లి, శ్రీరాంనగర్, వెంకటాద్రినగర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మల్లాపూర్, ఫిబ్రవరి 25: మండల కేంద్రం పరిధిలో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనుల దృష్ట్యా నేడు విద్యుత్ సరాఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వినీత్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతు ప నుల్లో భాగంగా మధ్యాహ్నం 3 గంట ల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఒకరిపై కేసు

సారంగాపూర్, ఫిబ్రవరి 25: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామానికి చెందిన ఓ మహిళకు మంత్రాలు వస్తాయని, ఆమెను బెదిరించిన వ్యక్తిపై ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సంకుటాల జలపతి, అమృత అనే మహిళ ఇంటికి వెళ్లి నా కూతురుకు మంత్రాలు చేస్తున్నావని దూషించాడు. తన కూతురు ఆరోగ్యంగా ఉండడం లేదని, దూషిస్తూ అమృతను చంపుతానని బెదిరించాడు. బాధితురాలు అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యమధర్మరాజు వారి ఆలయంలో పూజలు చేస్తున్న విప్ అడ్లూరి

నర్సన్న సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి, ఫిబ్రవరి 25: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారి సన్నిధిలో ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కోలుకున్న అనంతరం మొదటిసారి స్వామివారి దర్శనానికి వచ్చిన లక్ష్మణ్‌కుమార్‌కు దేవస్థానం సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా ఆశీర్వదించారు. ఈవో శ్రీనివాస్ స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ.. స్వామివారి కృపాకటాక్షాల వల్లనే రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో బయటపడగలిగానన్నారు. కాగా ధర్మపురి పట్టణంలోని కాశెట్టివాడలో ఆదివారం చీపిరిశెట్టి రాజేశ్ మిత్రబృందం ఆధ్వర్యంలో జగిత్యాల అపెక్స్ హాస్పిటల్ ఫిజీషియన్ ముత్తినేని ప్రమోద్ సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శిబిరాన్ని ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.

నేడు ప్రజావాణి

పెగడపల్లి, ఫిబ్రవరి 25: పెగడపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

వైభవంగా పార్వేట ఉత్సవం

కొనసాగుతున్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

అరణ్యంలోపార్వేట ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకుడు

సారంగాపూర్, ఫిబ్రవరి 25: బీర్‌పూర్ మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం పార్వేట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ శివారులోని అటవీ మార్గంలో స్వామి వారి గుర్రపు కాళ్ల అచ్చులు ఉన్న ప్రాంతానికి స్వామి వారిని మేళతాళాలతో పల్లకీలో తీసుకువెళ్లి పులిని సంహరించే మహా ఘట్టాన్ని నిర్వహించారు. గుర్రపు డెక్క, కాలు అచ్చులున్న ప్రాంతంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెంచులక్ష్మిని లక్ష్మీనరసింహస్వామి వారికి ఇచ్చి వివాహం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ సామ్రాట్ గౌడ్, మాజీ చైర్మన్ సుమన్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్‌లో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఫిబ్రవరి 25: పార్టీలకతీతంగా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కథలాపూర్‌లో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూప్‌లోకి మార్చేందుకు కృషి చేస్తామన్నారు. కథలాపూర్‌లో ముదిరాజ్ సంఘం భవనం కోసం ఐదు గుంటల స్థలంతో పాటు రూ.10 లక్షలు ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ముదిరాజ్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు నర్సయ్య, మండల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జునస్వామి బోనాలు

మల్లికార్జునస్వామి బోనాల ఊరేగింపులో భక్తులు

కథలాపూర్, ఫిబ్రవరి 25: భూషణరావుపేటలో ఆదివారం మల్లికార్జునస్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. సాయంత్రం భక్తులు బోనాలు తీసి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, యాదవసంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా జడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన బోరు బావిని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య ప్రారంభించారు.

రేణుకా ఎల్లమ్మకు బోనాల సమర్పణ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 25: మండలంలోని నాగులపేటలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా డప్పు చప్పుళ్ల మధ్య బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ గౌడ సంఘం సభ్యులు, మహిళలు ఉన్నారు.

తండ్రిపై కొడుకు దాడి

సారంగాపూర్, ఫిబ్రవరి 25: బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లిలో తండ్రిపై కొడుకు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆడెపు చంద్రయ్యకు ఇద్దరు కుమారులు. చంద్రయ్య ముంబైలో ఉన్న ఇండ్లను అమ్మి, వచ్చిన డబ్బును ఇద్దరు కుమారులకు సమానంగా పంచి, కొంత నగదును తన వద్ద ఉంచుకున్నాడు. ఇళ్లను కొన్న వారి పేరున రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని చిన్న కుమారుడు సత్తయ్యకు చెప్పాడు. దీంతో సత్తయ్య అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కోపంతో తండ్రి చంద్రయ్యను కర్రతో చితకబాదాడు. దీంతో చంద్రయ్య పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రవీందర్ పేర్కొన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ హర్షం

జగిత్యాల, ఫిబ్రవరి 25: తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె శ్రీనివాస్‌రెడ్డిని నియమించడంపై టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. టీయూడబ్ల్యూజే జాతీయ కార్యవర్గ సభ్యులు సురేందర్, ఇమ్రాన్, జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి మోరపల్లి ప్రదీప్ కుమార్, ప్రెస్ క్లబ్ మాజీ సెక్రెటరీ గూడ మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోపాలచారి తదితరులు సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బోళాశంకరస్వామి జాతర

లింగంపేటలో బోళాశంకరస్వామి జాతరలో చల్మెడ లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, ఫిబ్రవరి 25 : భీమారం మండలం లింగంపేటలో ఆదివారం బోళాశంకర స్వామి జాతరను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, మాలోత్ లచ్చనాయక్, మాజీ ఎంపీటీసీ పుప్పాల కొమురయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, నాయకులు కంచి శంకర్, లోక జలపతిరెడ్డి, గంగం ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో ఒకరి ఆత్మహత్య

కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 25: మండలంలోని కొండగట్టు గుట్టలో మెట్లదారి పక్కన ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ అబ్దుల్ రహీం వివరాల ప్రకారం.. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన భారతాల రాము (35) కొండగట్టులోని మెట్ల దారి పక్కన చెట్టుకు ఉరేసుకున్నాడు. భక్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహం కుళ్లిపొయిన స్థితిలో ఉండడంతో దాదాపు 20 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసులు పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

కనుల పండువలా రథోత్సవం

కథలాపూర్: వేంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు, మల్లాపూర్: మల్లికార్జునస్వామి రథాన్ని లాగుతున్న భక్తులు

కథలాపూర్/మల్లాపూర్, ఫిబ్రవరి 25: కథలాపూర్ మండలం తాండ్రియాలలో వేంకటేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం కనులపండువగా జరిగింది. ప్రత్యేక పూజలందుకున్న స్వామివారిని రథంపై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికి పూజలు చేశారు. ఉత్సవాల్లో వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, అర్చకులు సీతరామాచార్యులు, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మారుతి, బాల్క సంజీవ్, అల్లూరి జనార్దన్‌రెడ్డి, ఉరుమల్ల కృష్ణచారి, పాలెపు రాజేశ్, నాగమల్లేశ్ తదితరులు పాల్గొన్నారు. కాగా మల్లాపూర్ మండలం రత్నాపూర్‌లో మల్లికార్జునస్వామి జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకుడు శివకుమార్ ఆధ్వర్యంలో హోమం, అష్టోత్తర పూజ, అభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టు రథోత్సవ వేడుకలను నిర్వహించారు.

ధర్మపురి, ఫిబ్రవరి 25: బుగ్గారం మండల కేంద్రంలో గ్రామదేవతలైన నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ రథోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. రథంపై అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆసీనులను చేసి ఆలయం ముందు వీధిలో ఊరేగించారు. ముత్యాల, నల్ల పోచమ్మ ఆలయంలో భక్తులు, విప్ లక్ష్మణ్‌కుమార్ అమ్మ వార్లను దర్శించుకున్నారు.

వెల్గటూర్, ఫిబ్రవరి 25: మండలంలోని స్థంభంపల్లిలో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఐదు రోజుల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం రథోత్సవం నిర్వహించగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పాల్గొని షావ మోసి, రథాన్ని లాగారు.

రాయికల్, ఫిబ్రవరి 25: రాయికల్ పట్టణంలోని భీమన్నవాడలో భీమన్న ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతరలో భాగం గా శనివారం రాత్రి భీమేశ్వర స్వామి కల్యా ణం, ఆదివారం భక్తులకు సర్వదర్శనం, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం భీమేశ్వర స్వా మి రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నా రు. కార్యక్రమంలో భీమన్న అన్నదాన సేవ సమితి సభ్యులు నీలి రాములు, ఒజ్జల నరేందర్, సుతారి తిరుపతి, నీలి తిరుపతి, పడాల గోపి, ఒజ్జల రాజరెడ్డి, నీలి చిన్న రాములు, నరేశ్ ఉన్నారు.

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు

బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 25: బీఆర్ఎస్ పార్టీ క్రమశిక్షణకు ప్రతీక అని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆ పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవరెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కోవర్టుగా పనిచేసి బీఆర్ఎస్‌కు నష్టం చేయాలని యత్నించాడన్నాడు. పూర్తి ఆధారాలను జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకొచ్చామన్నారు. మాధవరెడ్డిని ఒక సారి మందలించి వదిలేసినా, మళ్లీ అదే తీరును అవలంభిస్తూ బీఆర్ఎస్‌కు నష్టం చేసేలా వ్యవహరిస్తున్నాడన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై తప్పుడు ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఆరోపణలను రుజువు చేయాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా జిల్లా అధ్యక్షుడి ఆదేశాలతో పన్నాల మాధవరెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తరపున పొందిన మున్సిపల్ కో ఆప్షన్ పదవికి మాధవరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొరపు గంగాధర్, లంక గంగాధర్, అంగడి పురుషోత్తం, నాయకులు జియ, ద్యావనపల్లి రాజారాం, ఎనగందుల శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

పలు పాఠశాలలో వీడ్కోలు హంగామా

జగిత్యాల, ఫిబ్రవరి 25: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్‌లో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ (ఫేర్‌వేల్ సెలబ్రేషన్స్ ఉత్సాహం-24) నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావా వసంత హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా వార్షిక పరీక్షలు బాగా రాసి, 10 జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్ రావు, మౌనికరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బోగ శ్రావణి, ఎంఈవో గాయత్రి, పీజీ హెచ్ఎం నీరజ, పీఆర్టీయూ అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మద్దెల సరోజన, ఎస్జీటీ ఉపాధ్యాయురాలు అనిత, జిల్లా ట్రస్మా ప్రెసిడెంట్ బోయినపల్లి శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని జ్యోతి హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కమటాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిపల్లి, ఫిబ్రవరి 25: మేడిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఆదివారం వీడ్కోలు పార్టీలను ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్‌లు చేస్తూ విద్యార్థులు ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, ఫిబ్రవరి 25: పట్టణంలోని 'విశ్వశాంతి' హైస్కూల్‌లో ఆదివారం జూనియర్లు, సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సినీ, జానపద, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయ నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. ఇక్కడ పాఠశాల ప్రతినిధులు శంకరశర్మ, సత్యంరావు ఉన్నారు.

జగిత్యాల మానస స్కూల్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

కొండగట్టులో 'సుంకె' దంపతుల పూజలు

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 25: కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్-దీవెన దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, నాయకులు జనగాం శ్రీనివాస్, మిట్టపల్లి సుదర్శణ్, రాజనర్సింగరావు, ఉన్నారు.

లలితాంబిక ఉత్సవాలు ప్రారంభం

రాయికల్, ఫిబ్రవరి 25: రాయికల్ పట్టణ కేంద్రంలోని లలితాంబిక ఆలయంలో మాత విగ్రహ ప్రాణః ప్రతిష్ఠ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజైన ఆదివారం గోమాత పూజ నిర్వహించి, తర్వాత రాయికల్ పట్టణంలో మంగళ వాయిద్యాల మధ్య లలితా మాత చిత్రపటంతో గ్రామంలో శోభాయాత్ర చేపట్టారు. ఆలయంలో పుణ్యవచనం, గణపతి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కొండగట్టులో కుంగిన రోడ్డు

భూకంపం వచ్చిందని వదంతులు



కొండగట్టులో కుంగిన రోడ్డు

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 25: మల్యాల మండలంలోని కొండగట్టులో ఆదివారం మధ్యాహ్నం కరీంనగర్-జగిత్యాల ప్రధాన రహదారిపై బస్టాండ్ సమీపంలో రోడ్డు కుంగింది. కొన్నేళ్ల క్రితం వేసిన రోడ్డు అనుకోకుండా కుంగడంతో భక్తులు, ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భూకంపం వచ్చిందని భయందోళనకు గురయ్యారు. కాగా ఈ విషయంపై నేషనల్ హైవే అథార్టీ అధికారులను సంప్రదించగా స్పందించలేదు.

చిన్నారి వైద్యానికి శ్రీరామ ట్రస్ట్ చేయూత

పెగడపల్లి, ఫిబ్రవరి 25: రాములపల్లికి చెందిన సుంకె మణెమ్మ-లచ్చయ్య దంపతుల కుమారుడు బాబు కొద్ది రోజులగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యానికి డబ్బు లేకపోవడంతో ఆర్థిక సాయం కోసం వారు నంచర్లకు చెందిన శ్రీరామ చారిటీ ట్రస్ట్ సభ్యులను సంప్రదించారు. దీంతో వారు దాతల సహకారంతో రూ.20,289 పోగు చేసి ఆదివారం బాబు తల్లి మణెమ్మకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నంచర్ల సింగిల్‌విండో మాజీ చైర్మన్ మల్లారెడ్డి, ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్, సభ్యులు లచ్చయ్య, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్, కట్ల శ్రీనివాస్, తిరుపతి, జనార్ధన్, భీమయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

ధర్మపురి, ఫిబ్రవరి 25: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలులో విఫలమైందని, మోదీ మళ్లీ ప్రధాని అయితేనే దేశం బాగుంటుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా రాష్ట్ర బీజేపీ విజయ సంకల్పయాత్ర చేపట్టగా యాత్ర ఆదివారం ధర్మపురికి చేరుకున్నది. ఈ సందర్భంగా యాత్ర రథంపై నుంచి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ కనీసం 10 స్థానాలను గెలుచుకుంటుందన్నారు. అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి మోదీ తన సత్తా చాటుకున్నారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, యాత్ర ఇన్‌చార్జి సోగాల కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం ఉన్నారు.

యాత్రలో స్వల్ప ఉద్రిక్తత

బీజేపీ విజయ సంకల్పయాత్రలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకున్నది. పార్టీలో సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదంటూ కొందరు కార్యకర్తలు సంకల్ప యాత్ర రథం వద్ద ఆందోళనకు దిగారు. కొందరు నాయకుల ఒంటెద్దు పోకడలతో కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను అధిష్ఠానం గుర్తించాలని ఈ సందర్భంగా కోరారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, ఫిబ్రవరి 25: మండలకేంద్రంలోని పోచమ్మ ఆలయం శిథిలావస్థకు చేరింది. ఇటీవలే గ్రామస్తులందరూ కలిసి ఆలయ పునర్ నిర్మాణ పనులు చేపట్టారు. దీంతో గ్రామానికి చెందిన మార్గం సతీశ్ రూ. 50 వేలను ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.

మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ఖరారు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 25: జిల్లాలోని 13 మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, గొల్లపల్లి మార్కెట్ కమిటీలకు జనరల్, ధర్మపురికి ఎస్సీ మహిళ, మల్యాలకు బీసీ మహిళ, కథలాపూర్‌కు జనరల్, మేడ